ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్మార్ట్ ఎడిషన్
Evening 6PM
సంపుటి (Volume): 1 ✦ సంచిక (Issue): 51 ✦ Published From: నంద్యాల (Nandyal) ✦ పేజీలు : 3 ✦https:www.prajarepublic.com ✦ వెల - 1/-
బుధవారం 25 సెప్టెంబర్ 2024
RNI No: APTEL/2023/87888
Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

# సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర: చంద్రబాబు

### వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు.



విజయవాడ, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: వరద సమయంలో అందరం కలిసి ఉద్యమ స్ఫూర్తితో ముందుకెళ్లినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. విజయవాడలో వరద బాధితులకు ఆర్థిక సాయం అందజేసేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. “పెద్ద విపత్తు కలిగినప్పుడు అందరం ఒక్కటై పనిచేయగలిగాం. ఒకవైపు వర్షపు నీరు వస్తుంటే.. మ-రోవైపు బుడమేరు నీరు పోటెత్తింది. అధికార యంత్రాంగంతో పాటు నేను స్వయంగా బురదలో దిగాను. తక్కువ సమయంలో విపత్తు నుంచి బయటపడగలిగాం. విరాళాల కోసం రాష్ట్రప్రజలంతా బ్రహ్మాండంగా స్పందించారు. వరద బాధితులకు సాయం చేద్దామని పిలుపునిస్తే అంతా ముందుకొచ్చారు. సీఎం సహాయనిధికి రూ.400 కోట్లు రావడం ఒక చరిత్ర. నాతో పాటు ఉద్యోగులంతా 11 రోజుల పాటు నిర్విరామంగా పనిచేశారు. వరద నీటిలో బాధితులకు అన్నిరకాల సాయం అందించే ప్రయత్నం చేశాం.

### బాధితులకు రూ.602 కోట్లు విడుదల

బుడమేరుతో పాటు ప్రకాశం బ్యారేజీకి ఈస్థాయిలో వరద ఎప్పుడూ రాలేదు. 11.90 లక్షల క్యూసెక్కుల గరిష్ఠ వరద సామర్థ్యం ఉంటే 11.47 లక్షల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. గత పాలకుల నిర్లక్ష్య వైఖరితో విజయవాడ వరద ముంపునకు కారణమైంది. కలెక్టర్ కార్యాలయంలోనే మకాం వేసి పరిస్థితి పర్యవేక్షించా. మొట్టమొదటిగా సింగ్ నగర్ వెళ్లి పరిస్థితి పరిశీలించి ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాతో మాట్లాడి బోట్లు, హెలికాప్టర్లు తెప్పించాం. పెద్ద సంఖ్యలో ఆహార పొట్లాలు, నీటి బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశాం. సహాయక చర్యల్లో 780 పొక్లెయిన్లు పని చేశాయి. 75 వేల ఇళ్లను, 331 కిలోమీటర్ల మేర రహదారులను ఫైర్ ఇంజిన్లు శుభ్రపరిచాయి. మొత్తం వర్షాలు, వరదల కారణంగా 47 మంది మృతి చెందారు. ఇప్పటివరకు రూ.400 కోట్ల మేర సీఎం సహాయ నిధికి డబ్బులు వచ్చాయి. చిన్నా పెద్దా అందరూ స్పందించారు. సంఘటితంగా ఉంటే ఎలాంటి విపత్తు అయినా ఎదుర్కొంటాం. రూ.602 కోట్లు ఇప్పటివరకు బాధితులకు విడుదల చేశాం. ఇందులో రూ.400 కోట్లు దాతలు ఇచ్చినవే. మొత్తం నష్టం రూ.6,800 కోట్ల మేర జరిగింది. 16 జిల్లాలు ప్రభావితం అయ్యాయి. మొత్తం 4 లక్షల మందికి ఆర్థిక సాయం అందించాం. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కిరాణ దుకాణాలు, తోపుడు బండ్లకు సహాయం చేస్తున్నాం. నష్టపోయిన పంటలకు సాయం అందిస్తున్నాం. ఇళ్లు మునిగిన వారికి రూ.25 వేలు చొప్పున, మొదటి అంతస్తులో ఉన్న వారికి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం చేశాం” అని చంద్రబాబు తెలిపారు.

జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు..

# పరిశీలనకు అత్యున్నతస్థాయి విదేశీ దౌత్యవేత్తల బృందం

### జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణను పరిశీలించడానికి అత్యున్నత స్థాయి విదేశీ దౌత్యవేత్తల బృందం జమ్మూకు చేరుకున్నారు.




శ్రీనగర్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల రెండోవిడత పోలింగ్ ఆరు జిల్లాల్లోని 26 నియోజకవర్గాల్లో ప్రారంభమైంది. ఈ విడతలో 25.78 లక్షల మంది ఓటర్లు 239 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు. 3,502 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ జరుగుతోంది. వాటిలో 1,056 పోలింగ్ కేంద్రాలు పట్టణాల్లో, 2,446 గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. కాగా జమ్మూలో ఎన్నికల పరిశీలనకు అత్యున్నత స్థాయి విదేశీ దౌత్యవేత్తల బృందం చేరుకుంది. వీరు అక్కడ జరిగే ఎన్నికల ప్రక్రియ పరిశీలనలో భాగంగా శ్రీనగర్ లోని పోలింగ్ స్టేషన్ను పరిశీలించారు. అమెరికా, మెక్సికో, గయానా, దక్షిణకొరియా, సోమాలియా, పనామా, సింగపూర్, నైజీరియా, స్పెయిన్, దక్షిణాఫ్రికా, నార్వే, టాంజానియా, రువాండ, అల్జీరియా, ఫిలిప్పీన్స్ సహా వివిధ దేశాల దౌత్యవేత్తలు జమ్మూలో పర్యటించనున్నారు.

### ఇది మా అంతర్గత విషయం :ఒమర్ అబ్దుల్లా

జమ్మూలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలను పరిశీలించేందుకు విదేశీ ప్రతినిధులను ఆహ్వానించిన కేంద్రం చర్యపై నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా మండిపడ్డారు. “ఇక్కడ జరుగుతున్న ఎన్నికలను పరిశీలించమని విదేశీ దౌత్యవేత్తలను కేంద్రం ఎందుకు అడిగిందో తెలియదు. దేశంలో జరిగే ఎన్నికల గురించి విదేశీ ప్రభుత్వాలు ఏవైనా వ్యాఖ్యలు చేస్తే.. ఇది మా అంతర్గత విషయమని తాము జోక్యం చేసుకోవద్దని భారత ప్రభుత్వం చెబుతుంది. అదేవిధంగా జమ్మూ అసెంబ్లీ ఎన్నికలు మా అంతర్గత విషయం. మాకు విదేశీ దౌత్యవేత్తల సర్టిఫికెట్ అవసరం లేదు. ఇప్పుడు వారిని ఎందుకు ఆహ్వానిస్తున్నారు?” అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రస్తుతం శ్రీనగర్, బడ్గామ్, రాజౌరీ, పూంఛ్, గండేర్బల్, రియాసీ జిల్లాల్లోని 26 స్థానాలకు పోలింగ్ జరుగుతోంది. మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, భాజపా జమ్మూకశ్మీర్ చీఫ్ రవీందర్ రైనా, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తారిఖ్ హమీద్ కర్రా సహా పలువురు కీలక నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గండేర్బల్, బడ్గామ్ స్థానాల్లో ఒమర్ అబ్దుల్లా పోటీలో ఉన్నారు. సెంట్రల్ షాల్టెంగ్ నియోజకవర్గంలో హమీద్ కర్రా, నౌషేరా స్థానంలో రవీందర్ రైనా బరిలో నిలిచారు. జమ్మూకశ్మీర్‌లో మూడు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. మొదటి దశలో 24 స్థానాలకు సెప్టెంబర్ 18న పోలింగ్ జరగగా, రెండో దశలో 26 స్థానాలకు బుధవారం(నేడు) పోలింగ్ జరుగుతోంది. మూడో దశలో 40 స్థానాలకు అక్టోబర్ 1న పోలింగ్, 8న ఓట్ల లెక్కింపు జరగనుంది.

# నిరుద్యోగ యువత డిమాండ్-సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి: సీఎం రేవంత్

### రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.



హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను గుర్తించి అన్ని శాఖల్లో భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. మాసబ్యాంక్లో లో బీఎఫ్ఎస్ఐ స్కిల్ ప్రోగ్రామ్ను సీఎం, మంత్రి శ్రీధరబాబు ప్రారంభించారు. ఇంజినీరింగ్, డిగ్రీ విద్యార్థులకు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) రంగాల్లో ఉద్యోగాలను కల్పించడమే లక్ష్యంగా వినూత్న కోర్సుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా స్కిల్ ప్రోగ్రామ్ను ప్రారంభించింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. “2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పోదు. దీని తీవ్రతను మా ప్రభుత్వం గుర్తించింది. ఏటా 3లక్షల మంది పట్టాలు తీసుకుని బయటకు వస్తున్నారు. ఉపాధి అవకాశాలపై పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడాం. ఎలాంటి కోర్సులు చదివిన వారు కావాలని వారిని అడుగుతున్నాం. నిరుద్యోగ యువత డిమాండ్- సప్లయ్ సూత్రం గుర్తుంచుకోవాలి. డిగ్రీ చదివేవారు భవిష్యత్తు దిశగా ఆలోచించాలి. కొందరు విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. బ్యాంకులు, బీమా రంగాల్లో ఎక్కువ ఉద్యోగాలు ఉన్నాయి. నాయకుడిగా రాణించాలన్నా నైపుణ్యం ఉండాలి. ఉద్యోగాలు, ఉపాధి లేకుంటే చెడు వ్యసనాల వైపు వెళ్లే ప్రమాదం ఉంది. బీటెక్ చదివిన వారు కూడా డ్రగ్స్ విష వలయంలో చిక్కుకుంటున్నారు. ఈ సమస్య నిర్మూలనకు కార్యక్రమం చేపట్టాం. ప్రభుత్వం ఒక్కటే దీన్ని పరిష్కరించలేదు. అందరూ కలిస్తేనే డ్రగ్స్ నిర్మూలన సాధ్యం. మారుతున్న కాలానికి అనుగుణంగా మారాలి. మన విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడాలి” అని రేవంత్ రెడ్డి అన్నారు.

### త్వరలో మరో 35వేల పోస్టులు భర్తీ చేస్తాం..

“ఇంజినీరింగ్ విద్యార్థులు జాబ్ స్కిల్స్ నేర్చుకోవడం లేదు. కొన్ని కళాశాలల్లో అధ్యాపకులు, వసతులు ఉండటం లేదు. కళాశాలలు ఇలాగే కొనసాగితే గుర్తింపు రద్దు చేసేందుకు వెనుకాడం. త్వరలో యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తాం. టీజీపీఎస్సీ వెబ్సైట్లో 30లక్షల మంది నమోదు చేసుకున్నారు. రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా 60లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే 30వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. డీఎస్సీ, గ్రూప్స్ విభాగాల్లో మరో 35వేల ఉద్యోగాల భర్తీ చేపట్టాం. త్వరలో మరో 35 వేల పోస్టులు భర్తీ చేస్తాం. ఎంత చదువుకున్నా నాలెడ్జ్, కమ్యూనికేషన్ ఉంటేనే మంచి ఉద్యోగాలు వస్తాయి” అని సీఎం అన్నారు.

# భారత భూభాగాన్ని పాకిస్థాన్తో పోల్చడం సరికాదు :సుప్రీంకోర్టు

### భారత భూభాగాలను పాకిస్థాన్తో పోల్చడం ప్రాదేశిక సమగ్రతకు విరుద్ధమని నేడు సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.



దిల్లీ, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: భారత్లో లోని ఏ ప్రాంతాన్ని పాకిస్థాన్తో పోల్చడం సరికాదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ మందలించారు. అది దేశ ప్రాదేశిక సమగ్రతకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఓ కేసు విచారణ సందర్భంగా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి చేసిన అభ్యంతరకరమైన వ్యాఖ్యలకు సంబంధించి సుమోటో ప్రొసీడింగ్స్ ను విరమించుకుంటూ సీజేఐ ఈవిధంగా స్పందించారు. న్యాయమూర్తి బహిరంగ క్షమాపణ చెప్పడంతో సుమోటో కేసును మూసివేస్తున్నట్లు తెలిపింది. న్యాయవ్యవస్థ గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. ఇటీవల ఓ భూవ్యవహారానికి సంబంధించిన కేసులో హైకోర్టు జడ్జి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీశానంద విచారణ చేపట్టారు. ఆ ప్రాంతాన్ని పాకిస్థాన్తో పోలుస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడమే కాక, ఈ కేసును వాదించిన మహిళా న్యాయవాది పైనా తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారమంతా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో సుప్రీంకోర్టు దృష్టికి వెళ్లింది. కోర్టుల్లో న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాల్సిన అవసరాన్ని జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలో ఐదుగురు న్యాయవ-యూర్తుల ధర్మాసనం వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే.

### నెయ్యి కల్తీ ఘటన.. పోలీసులకు తితిదే ఫిర్యాదు

నెయ్యి కల్తీ ఘటనపై పోలీసులకు తితిదే ఫిర్యాదు చేసింది.




తిరుపతి, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: నెయ్యి కల్తీ ఘటనపై పోలీసులకు తితిదే ఫిర్యాదు చేసింది. ఏఆర్ డెయిరీ సంస్థపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తిరుపతి తూర్పు పీఎస్లో తితిదే ప్రొక్యూర్మెంట్ జీఎం మురళీకృష్ణ ఫిర్యాదు చేశారు. నిబంధనలు అతిక్రమించి కల్తీ నెయ్యి సరఫరా చేశారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

# అన్ని జిల్లాలకు ఎయిర్పోర్టు కనెక్టివిటీకి ఏర్పాట్లు :మంత్రి లోకేశ్

### ఏపీలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలున్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. విశాఖలో నిర్వహించిన సీఐఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు.

విశాఖ, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: ఏపీలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలున్నాయని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. విశాఖలో నిర్వహించిన సీఐఐ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. పరిశ్రమలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రోత్సాహకాల కోసం కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పరిశ్రమలకు అనువైన వాతావరణం ఉందని తెలిపారు. విశాఖ రీజియన్ లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. గ్రీన్ ఎనర్జీ విషయంలో రాష్ట్రంలో మంచి విధానం అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. అన్ని జిల్లాలకు ఎయిర్పోర్టు కనెక్టివిటీకి ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్ హబ్ విశాఖ రూపుదిద్దుకుంటోందని లోకేశ్ తెలిపారు. “చంద్రబాబు నేతృత్వంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా అడుగులు పడుతున్నాయి. దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నాన్ని తీర్చిదిద్దుతాం. 20లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలి. 2047 నాటికి దేశంలో నెంబర్ 1 రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి చేయడానికి రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. అభివృద్ధి వికేంద్రీకరణపై ప్రధానంగా దృష్టిసారించాం. ఇందులో భాగంగా ప్రతిజిల్లాలో ఒక రంగంపై దృష్టిసారించాం. కర్నూలు జిల్లాలో రెన్యువబుల్ ఎనర్జీ అభివృద్ధిపై దృష్టి సారిస్తాం. రాబోయే అయిదేళ్లలో 72 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అనంతపురం జిల్లాలో ఆటోమొబైల్ మ్యానుఫ్యాక్చరింగ్, చిత్తూరు, కడప జిల్లాల్లో ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీస్.. ప్రకాశం జిల్లాలో బయో ఫ్యూయల్, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో క్యాపిటల్ రీజియన్, గోదావరి జిల్లాలో ఆక్వాఉత్పత్తుల పరిశ్రమలను అభివృద్ధి చేస్తాం. విశాఖలో అంతర్జాతీయ స్థాయి డేటా సెంటర్ అభివృద్ధి చేయ-బోతున్నాం. ఉత్తరాంధ్రను ఫార్మా హబ్ తీర్చిదిద్దుతాం. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభమయ్యాక విశాఖపట్నంతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలు విప్లవాత్మకమైన అభివృద్ధి సాధిస్తాయి. విశాఖపట్నాన్ని ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తయారుచేయడమే మా లక్ష్యం” అని లోకేశ్ తెలిపారు



# పాలమూరు-రంగారెడ్డి మాకు అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు : మంత్రి ఉత్తమ్

### తమకు అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు ‘పాలమూరు-రంగారెడ్డి’ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.


జడ్చర్ల, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: తమకు అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టు ‘పాలమూరు-రంగారెడ్డి’ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మహబూబ్నగర్ జిల్లాలోని జడ్చర్ల మండలంలో మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన పర్యటించారు. కిష్టారంలోని ఉదండాపూర్ జలాశయం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం రూ.27,500 కోట్లు ఖర్చు చేసి ఎకరాకు కూడా నీరివ్వలేదన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను కూడా భారాస ప్రభుత్వం పూర్తి చేయలేదని విమర్శించారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులూ పూర్తి చేస్తామన్నారు. ఉదండాపూర్ నిర్వాసితులకు రూ.45 కోట్లు విడుదల చేశామన్నారు. అనంతరం గట్టు ఎత్తిపోతల ప్రా-జెక్టు పనులను మంత్రులు పరిశీలించారు.



# పోలీసు కస్టడీకి జానీ మాస్టర్.. అనుమతించిన కోర్టు

### అత్యాచార ఆరోపణలు, పోక్సో కేసులో అరెస్టయిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించింది.


హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: అత్యాచార ఆరోపణలు, పోక్సో కేసులో అరెస్టయిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పోలీసు కస్టడీకి కోర్టు అనుమతించింది. నాలుగు రోజుల పాటు కస్టడీ ఇస్తూ రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్సో కోర్టు ఆదేశాలు జారీ చేసింది. థర్డ్ డిగ్రీ ప్రయోగించవద్దని.. అవసరమైతే న్యాయవాది సమక్షంలో విచారించాలని సూచించింది. ప్రస్తుతం జానీ మాస్టర్ చంచల్గూడ జైలులో ఉన్నారు. అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ ఫిర్యాదుతో ఆయనపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు. కోర్టు అనుమతి నేపథ్యంలో జానీ మాస్టర్ను కస్టడీలోకి తీసుకునేందుకు పోలీసులు చంచల్ గూడ జైలుకు వెళ్లారు. ఈనెల 28 వరకు నార్సింగి పోలీసులు ఆయన్ను ప్రశ్నించనున్నారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# హరియాణాలో భాజపాకు మద్దతు పెరుగుతోంది :మోదీ

**హరియాణాలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్‌కు ఆశలు సన్నగిల్లుతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.**



చండీగఢ్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: హరియాణాలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో భారతీయ జనతా పార్టీ(భాజపా)కు ప్రజల మద్దతు పెరుగుతోందని పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్కు ఆశలు సన్నగిల్లుతున్నాయన్నారు. కాంగ్రెస్ ఎక్కడ అధికారంలో ఉన్నా.. బంధుప్రీతి స్పష్టంగా కనిపిస్తోందని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే ప్రభుత్వ వ్యవస్థలో అవినీతి పురుడుపోసుకుందని దుయ్యబట్టారు. ఆ పార్టీ హరియాణాను వారి వారసులకు, మధ్యవర్తులకు అప్పగించిందని మండిపడ్డారు. ప్రస్తుతం భాజపా ప్రభుత్వ హయాంలో వ్యవసాయ, పరిశ్రమల రంగాల్లో దేశం అగ్రస్థానంలో ఉందని ప్రధాని పేర్కొన్నారు. పారిశ్రామిక వృద్ధితోనే దళితులు, పేదల సాధికారత ముడిపడి ఉందని అంబేద్కర్ పేర్కొన్నారని తెలిపారు.

**మోదీ చిత్రంతో చిన్నారి**

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని ప్రసంగిస్తున్న సమయంలో ఓ బాలుడు తాను గీసిన మోదీ చిత్రాన్ని చూపుతుండటం ఆయన గమనించారు. తన చిరునామా రాసి, ఆ చిత్రాన్ని భద్రతా సిబ్బందికి అందించాలని బాలుడిని కోరారు.

**ప్రధాని మోదీపై కాంగ్రెస్ మండిపాటు..**

కాగా కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఎన్డీఏ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. రైతులకు భాజపా ద్రోహం చేసిందని.. వారు తమ సమస్యలను చెప్పుకోవడానికి వస్తే పోలీసులతో లాఠీచార్జ్ చేయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2021లో వ్యవసాయ సాగుచట్టాలు రద్దు చేసిన తర్వాత కేంద్రం రైతులకు ఇచ్చిన హామీలు ఎటు పోయా-యని ఆయన ప్రశ్నించారు. రైతుల డిమాండ్లు తీరుస్తామని హామీ ఇచ్చిన భాజపా నేతలు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారంటూ దుయ్యబట్టారు. మోదీ సర్కార్పై హరియాణా రైతులు పూర్తిగా నమ్మకం కోల్పోయారని పేర్కొన్నారు. 90 అసెంబ్లీ స్థానాలున్న హరియాణా శాసనసభకు అక్టోబర్ 5న పోలింగ్ జరగనుండగా.. జమ్మూకశ్మీర్ తో పాటే అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడించనున్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ యోచనేలేదు :మంత్రి నారా లోకేశ్

**స్టీల్ ప్లాంట్ అంశంపై కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ విమర్శించారు.**



విశాఖపట్నం, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: స్టీల్ ప్లాంట్ అంశంపై కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ విమర్శించారు. విశాఖపట్నంలో మీడియాతో ఆయన మాట్లాడారు. "విశాఖ స్టీల్ప్లాంట్ ప్రైవేటీకరణ జరగనీయబోమని స్వయంగా సీఎం చంద్రబాబే చెప్పారు కదా. పాదయాత్ర సమయంలో నేను కూడా అదే చెప్పాను. గత ఐదేళ్లలో విశాఖ ఉక్కుకు ఏ కొంచెమైనా సాయం జరిగిందా? ప్రైవేటీకరణ యోచనే లేదు. వైకాపా మాత్రం ప్రతిరోజూ ఎక్స్‌లో పోస్ట్ పెడుతుంది. ఇంకా వాళ్లకు బుద్ధిరాలేదు" అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

# ఎర్రమట్టి దిబ్బల్లో పనుల నిలుపుదలకు హైకోర్టు ఆదేశం

**భీమిలి ఎర్రమట్టి దిబ్బల వద్ద పనుల నిలుపుదలకు ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఇక్కడి తవ్వకాలపై ఇటీవల ఉన్నత న్యాయస్థానంలో వ్యాజ్యం దాఖలైంది.**

విశాఖ, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: జిల్లాలోని భీమిలి ఎర్రమట్టి దిబ్బల వద్ద పనుల నిలుపుదలకు ఏపీ హైకోర్టు ఆదేశించింది. ఇక్కడి తవ్వకాలపై ఇటీవల ఉన్నత న్యాయస్థానంలో వ్యాజ్యం దాఖలైంది. జనసేన కార్పొరేటర్ మూర్తియాదవ్, మత్స్యకార నాయకుడు శంకర్ ఇందుకు సంబంధించి పిల్ దాఖలు చేశారు. దిబ్బలు తవ్వుతున్న ప్రదేశం వారసత్వ సంపద పరిధిలోకి వస్తుందని అందులో పేర్కొన్నారు. అనుమతులు లేకుండా సొసైటీ పనులు చేస్తోందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈక్రమంలో పనులు నిలపాలని జీవీఎంసీ, ఇతర సంబంధిత శాఖలకు హైకోర్టు నోటీసులు ఇచ్చింది.

# కాళేశ్వరం వైఫల్యాలకు ఎవరు బాధ్యత వహిస్తారు?.. అకౌంట్స్ అధికారులకు కమిషన్ ప్రశ్నలు

**కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆర్థిక స్థోమత, క్రమశిక్షణా వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అధికారులను ప్రశ్నించింది.**



హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఆర్థిక స్థోమత, క్రమశిక్షణ వైఫల్యానికి ఎవరు బాధ్యత వహిస్తారని జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. అధికారులను ప్రశ్నించింది. కమిషన్ ముందు కాళేశ్వరం కార్పొరేషన్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ వెంకట అప్పారావు, చీఫ్ అకౌంట్ ఆఫీసర్ పద్మావతి, డైరెక్ట్ ఆఫ్ వర్క్స్ అకౌంట్ చీఫ్ ఫణిభూషణ్ శర్మ బుధవారం హాజ-రయ్యారు. గతంలో దాఖలు చేసిన అఫిడవిట్ల ఆధారంగా కమిషన్ వారిని ప్రశ్నించింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు నిధుల సేకరణ, బిల్లుల చెల్లింపు తదితర అంశాలపై ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్.. కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, సిబ్బంది, ఉద్యోగుల జీతాలు, చెల్లింపులపై ఆరా తీశారు. కార్పొరేషన్ ద్వారా రుణాలు తీసుకొని బిల్లులు వెంటనే చెల్లించకుండా బ్యాంకుల్లో ఫిక్స్ డ్ డిపాజిట్ చేసినట్లు వెంకట అప్పారావు కమిషన్కు తెలిపారు. ఫిక్స్ డిపాజిట్ ద్వారా వచ్చిన మొత్తాన్ని కార్పొరేషన్ నిర్వహణ కోసం వాడినట్లు చెప్పారు. కార్పొరేషన్ ట్రేడింగ్ బ్యాలెన్స్ అకౌంట్స్ ప్రతి సంవత్సరం తనిఖీ చేస్తారా? రుణాలు ఎవరి ఆదేశాల మేరకు తీసుకున్నారని కమిషన్ ప్రశ్నించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు, కార్పొరేషన్ బోర్డు ఆమోదం తర్వాత రుణాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. రుణాలు తీసుకున్న తర్వాత కార్పొరేషన్కు ఏమైనా ఆస్తులు వచ్చాయా? అని కమిషన్ ప్రశ్నించగా.. ప్రస్తుతం ఎలాంటి ఆదాయం లేదని, ఆస్తులు రాలేదని అధికారులు బదులిచ్చారు. బిల్లుల చెల్లింపులు నిబంధనల ప్రకారమే జరిగాయని చెప్పారు. కాగ్ నివేదిక గురించి అకౌంట్స్ అధికారులను జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నలు అడిగారు. కాళేశ్వరం ప్రాజెక్టు బిల్లుల చెల్లింపు విషయంలో కాగ్ నివేదికతో అంగీకరిస్తారా? అని అడగ్గా.. ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా కాగ్ నివేదిక ఇచ్చిందని అధికారులు తెలిపారు. ఆర్థిక స్థోమత, క్రమశిక్షణా వైఫల్యం విషయంలో తాము స్పందించలేమని చెప్పారు. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ పద్మావతి కమిషన్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా దాటవేశారు. పలు ప్రశ్నలకు తనకు సంబంధం లేదు, తెలియదు, చెప్పలేను అని సమాధానం ఇచ్చారు. చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్గా ఉండి తెలియదంటే ఎలా? ఖజానాపై అంత భారం పడుతుంటే పట్టింపు లేదా అంటూ ఆమెపై కమిషన్ అసహనం వ్యక్తం చేసింది.

# మూసీ ప్రాజెక్టుకు రూ.లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే అవసరం ఉందా?: కేటీఆర్

**ఫతేనగర్ ఎస్టీపీ(మురుగు శుద్ధి కేంద్రం)ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, ఆ పార్టీ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పరిశీలించారు.**



హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: తమ హయాంలో హైదరాబాద్ను మురికి నీటి రహిత నగరంగా మార్చాలనే గొప్ప లక్ష్యంతో ఎస్టీపీ(మురుగు శుద్ధి కేంద్రం)లను ప్రారంభించామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఫతేనగర్ ఎస్టీపీ(మురుగు శుద్ధి కేంద్రం)ని ఆ పార్టీ నేతలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులతో కలిసి పరిశీలించారు. వీటి నిర్మాణంపై కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిస్తోందని విమర్శించారు. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. తమ హయాంలో మె-ుత్తం 31 ఎస్టీపీల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రూ.3,866 కోట్లతో మురుగునీటి శుద్ధి కార్యక్రమం ప్రారంభించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మూసీ సుందరీకరణ అంటోందని ఎద్దేవా చేశారు. దీని కోసమే రూ.వేలు, లక్షల కోట్లు అంటే అందరికీ అనుమానం వస్తోందన్నారు. డబుల్ బెడ్రూమ్ ఇళ్లపై రేవంత్రెడ్డి, భట్టి విక్రమార్క అనేక అబద్ధాలు చెప్పారని విమర్శించారు. ఎస్టీపీల పెండింగ్ పనులను ఈ ప్రభుత్వం త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరుతో పెద్దలకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం జరుగుతోందని చెప్పారు. మరోవైపు కూకట్పల్లి ఎస్టీపీని కేటీఆర్, భారాస నేతలు పరిశీలించనున్నారు. "మూసీ సుందరీకరణ పేరుతో కుంభకోణం జరుగుతోంది. దీని టెండర్లను పాకిస్థాన్ కంపెనీలకు కట్టబెడుతున్నారు. ఎస్టీపీల్లో శుద్ధి చేసిన నీరు మూసీ నదిలోకి వెళ్లోంది. 94 శాతం స్వచ్ఛమైన నీరు వెళ్తున్నప్పుడు మళ్లీ శుద్ధి ఎందుకు? ఈ ప్రాజెక్టుకు రూ. లక్షన్నర కోట్లు ఖర్చు పెట్టే అవసరం ఉందా?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

# లైంగిక వేధింపుల కేసు.. సత్యవేడు ఎమ్మెల్యేకు హైకోర్టులో ఊరట

**సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలానికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన లైంగిక వేధింపుల కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది.**





అమరావతి, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలానికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నమోదైన లైంగిక వేధింపుల కేసును ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తనను బెదిరించి అత్యాచారం చేశారంటూ తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలానికి చెందిన బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా.. ఆదిమూలంపై తిరుపతి తూర్పు ఠాణా పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును కొట్టేయాలంటూ ఆదిమూలం హైకోర్టును ఆశ్రయించారు. ఇటీవల జరిగిన విచారణలో ఆయన తరఫు సీనియర్ న్యాయవాది సి.రఘు వాదనలు వినిపిస్తూ.. పోలీసులు ప్రాథమిక విచారణ చేయకుండా కేసు నమోదు చేశారన్నారు. మూడో వ్యక్తి ఒత్తిడితో పిటిషనర్పై ఆ మహిళ ఫిర్యాదు చేశారన్నారు. 'వలపు వల' (హనీట్రాప్)గా దీనిని న్యాయవాది పేర్కొన్నారు. అత్యాచారం సెక్షన్ నమోదు చెల్లదనీ.. ఎఫ్ఆర్ను కొట్టేయాలని కోరారు. ఫిర్యాదు చేసిన మహిళ తరఫున న్యాయవాది కె. జితేందర్ వాదనలు వినిపించారు. ఆ మహిళ కూడా స్వయంగా కోర్టుకు హాజరై.. ఆదిమూలంపై పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులోని ఆరోపణలు, ఎఫ్ఐఆర్లో పేర్కొన్న అంశాలన్నీ అవాస్తవమని పేర్కొంటూ అఫిడవిట్ను హైకోర్టులో దాఖలు చేశారు. ఈ విషయాలను పరిగణనలోకి తీసుకొని ఎమ్మెల్యేపై కేసును కొట్టేయాలని కోరారు. ఈ నేపథ్యంలో కేసును కొట్టివేస్తూ హైకోర్టు తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

# రాములవారి ఆలయ రథానికి నిప్పు ఘటన.. వ్యక్తి అరెస్ట్

**హనకహాళ్లలో రాములవారి ఆలయ రథానికి నిప్పు పెట్టిన ఘటనపై 24 గంటల్లో కేసును ఛేదించామని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ తెలిపారు.**


అనంతపురం, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: హనకనహాళ్లో రాములవారి ఆలయ రథానికి నిప్పు పెట్టిన ఘటనపై 24 గంటల్లో కేసును ఛేదించామని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీశ్ తెలిపారు. ఈశ్వర్రెడ్డి అనే వ్యక్తి రథానికి నిప్పు పెట్టినట్లు గుర్తించామన్నారు. అనంతపురంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. "ఈనెల 23న ఆలయ రథానికి నిప్పు పెట్టారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు 24 గంటల్లో కేసును ఛేదించాం. ఎర్రిస్వామిరెడ్డి సోదరులు రూ.20లక్షలు వెచ్చించి 2022లో రథం చేయించారు. దీనికోసం గ్రామస్థుల నుంచి ఎలాంటి విరాళాలు సేకరించలేదు. ఈ విషయంలో అన్నదమ్ముల మధ్య వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో జరిగిన గొడవతో రథానికి ఎర్రిస్వామిరెడ్డి కుమారుడు ఈశ్వర్రెడ్డి నిప్పుపెట్టాడు. అర్ధరాత్రి పెట్రోల్ పోసి నిప్పుపెట్టినట్లు విచారణలో అంగీకరించాడు. అతడు ప్రస్తుతం వైకాపా కార్యకర్త.. అయితే దీనిలో రాజకీయ కోణం లేదు. రథానికి నిప్పు అంశంలో మరేవరైనా ఉన్నారా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నాం. ఈశ్వర్రెడ్డిని అరెస్ట్ చేశాం" అని ఎస్పీ తెలిపారు. కణేకల్లు మండలం హనకనహాళ్ లోని ఆలయ రథానికి సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడం కలకలం రేపింది. షెడ్డులో మంటలు, పొగ వ్యాపించడంతో స్థానికులు అప్రమత్తమై మంటలు ఆర్పివేశారు. అప్పటికే రథం కొంతమేర కాలిపోయింది. తిరుమల లడ్డూ ప్రసాదం వివాదం నేపథ్యంలో ఈ ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు సీరియస్గా తీసుకున్నారు. సమగ్రంగా దర్యాప్తు చేయాలని పోలీసు ఉన్నతాధికారులను ఆదేశించారు. ఘటనా స్థలాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ వినోద్కుమార్, ఎస్పీ జగదీశ్ పరిశీలించారు. వివరాలు ఆరా తీశారు. కులం, మతం, గొడవలకు సంబంధించి జరిగిన ఘటన కాదని తేల్చారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ కేసు వివరాలను వెల్లడించారు.



# రెండోరోజూ జలదిగ్బంధంలోనే ఏడుపాయల ఆలయం

**మెదక్ జిల్లా ఏడుపాయలలో ఉన్న వన దుర్గామాత ఆలయం రెండోరోజూ జలదిగ్బంధంలో ఉంది.**

పాపన్నపేట, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: మెదక్ జిల్లా ఏడుపాయలలో ఉన్న వన దుర్గామాత ఆలయం రెండోరోజూ జలదిగ్బంధంలో ఉంది. సింగూరు ప్రాజెక్టు నుంచి నీరు వదలడంతో గర్భగుడిలోకి వరద చేరింది. ఆలయం ఎదుట మంజీరా ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతున్నాయి. ఈనెలలో కురిసిన భారీ వర్షాలతో 12 రోజుల పాటు ఏడుపాయల ఆలయం మూతపడింది. మరోవైపు సింగూరు ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ఒక గేటును ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.



# చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు.. అదే నా జీవిత లక్ష్యం: ఆర్.కృష్ణయ్య

**బీసీ ఉద్యమం బలోపేతానికే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య తెలిపారు.**

హైదరాబాద్, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: బీసీ ఉద్యమం బలోపేతానికే తాను రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయబోతున్నట్లు చెప్పారు. దీనిద్వారా దేశవ్యాప్తంగా ఉన్న బీసీలకు న్యాయం జరగాలన్నారు. విద్యానగర్ లోని బీసీ భవన్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "వివిధ పద్ధతుల్లో ఉద్యమం చేస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు న్యాయం చేయడం లేదు. బీసీల తరఫున చట్టసభల్లో ప్రశ్నించినా సమాధానం రాలేదు. ఇంకా నాలుగేళ్ల పదవీకాలం ఉన్నా బీసీల గురించి ఆలోచించే ఎంపీ పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. ప్రజా ఉద్యమం, బీసీ ఉద్యమమే నా కార్యాచరణ. రాజ్యాధికారంలో వాటాతో పాటు చట్టసభల్లో 50 శాతం సీట్లు ఇవ్వాలి. అసెంబ్లీ ఎన్నికల్లో 21 సీట్లు ఇచ్చారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు పెంచాలి. బీసీల కోసం చాలా త్యాగాలు చేయాల్సివస్తుంది. గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేయాలని కోరుతున్నాం. అన్ని పార్టీల వారు ఈ ఉద్యమంలోకి రావాలి. చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడమే నా జీవిత లక్ష్యం. దీనికోసం ప్రతి బీసీ బిడ్డా పోరాడాలి" అని ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. మరోవైపు ఆర్. కృష్ణయ్యను ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కలిశారు. బీసీలకు న్యాయం జరగాలని.. అందుకు తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీలోకి రావాలని కృష్ణయ్యను ఆయన ఆహ్వానించారు.



# వైకాపా నేత అంబటి మురళీ అపార్ట్మెంట్లో అధికారుల తనిఖీలు

గుంటూరు, (రిపబ్లిక్ న్యూస్), సెప్టెంబర్ 25: వైకాపా నేత అంబటి మురళీకృష్ణకు చెందిన గ్రీన్ గ్రేస్ అపార్ట్మెంట్లో మరోసారి తనిఖీలు జరుగుతున్నాయి. నిర్మాణాలకు రైల్వే ఎన్వోసీ రద్దు లేఖను పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర బయటపెట్టిన విషయం తెలిసిందే. ఎన్వోసీ రద్దు చేసిన తర్వాత కూడా నిర్మాణం జరుగుతోందని ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పట్టాభిపురంలోని బహుళ అంతస్తుల నిర్మాణాలను గుంటూరు నగరపాలక సంస్థ అధికారులు, రైల్వేశాఖ అధికారులు సంయుక్తంగా తనిఖీలు చేపట్టారు. గుంటూరులోని పట్టాభిపురం ప్రధాన రహదారి పక్కన ఖరీదైన ప్రాంతంలో 5.80 ఎకరాల్లో జీ౦14 అపార్ట్మెంట్ నిర్మాణం చేపట్టారు. వైకాపా ఐదేళ్ల పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఈ భవంతిని నిర్మించినట్లు ఆరోపణలున్నాయి. ఇందులో 510 ఫ్లాట్లు ఉండగా, ప్రాజెక్టు విలువ రూ.500 కోట్లుగా అంచనా. రైల్వే ట్రాక్ పక్కనే నిర్మాణాలు జరుగుతుండటంతో రైల్వే శాఖ నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాల్సి ఉంది. ఐదు అంతస్తుల భవనం నిర్మిస్తున్నామని రైల్వేశాఖ నుంచి ఎన్వోసీ తీసుకుని 15 అంతస్తుల భవనం నిర్మిస్తున్నారు. ఐదంతస్తులకు మాత్రమే కార్పొరేషన్ నుంచి అనుమతి తీసుకొని తర్వాత ప్లాన్ మార్చి 15 అంతస్తులు నిర్మిస్తున్నారని, అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ నిబంధనల ఉల్లంఘన కారణంగా కార్పొరేషన్ అనుమతి ఇవ్వలేదని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్

# నాగచైతన్యతో ఎంగేజ్‌మెంట్.. శోభితా ధూళిపాళ్ల ఆసక్తికర వ్యాఖ్యలు


నటుడు నాగచైతన్య, నటి శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం ఇటీవల జరిగిన విషయం తెలిసిందే. ఎంగేజ్మెంట్‌ను ఉద్దేశించి తాజాగా ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.



నటుడు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం ఇటీవల జరిగిన విషయం తెలిసిందే. ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో జరిగిన ఎంగేజ్మెంట్ను ఉద్దేశించి తాజాగా ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా ఆ ఫంక్షన్ జరిగిందని ఆమె తెలిపారు. "నిశ్చితార్థ వేడుక గ్రాండ్గా జరగాలని నేను ఎప్పుడూ ప్రణాళిక, లేదా కలలు కనలేదు. జీవితంలో ముఖ్యమైన ఆ క్షణాలను ఆస్వాదించాలని అనుకున్నా. తెలుగు సంప్రదాయాలకు అనుగుణంగా ఇలాంటి వేడుకలు జరగాలని ఎప్పుడూ అనుకునేదాన్ని. నా తల్లిదండ్రులు, సంస్కృతి, సంప్రదాయాలకు ఎంతగానో విలువ ఇస్తా. వాటితో నేను మమేకమై ఉన్నాను. అనుకున్న విధంగానే సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక చాలా సింపుల్గా, ప్రశాంతంగా, సంప్రదాయబద్ధంగా జరిగింది. అందమైన క్షణాలతో నా మనసు నిండింది. కాబట్టి, అది సింపుల్గా జరిగిందని అనుకోవడం లేదు. నా వరకూ అది చాలా పర్ఫెక్ట్ 3పూర్తైంది" అని శోభితా ధూళిపాళ్ల తెలిపారు. చై-శోభిత ఎంతోకాలం నుంచి స్నేహితులుగా ఉన్నారు. ఈ క్రమంలో ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో ఆగస్టు 8న వీరి నిశ్చితార్థం జరిగింది. హైదరాబాద్లోని నాగార్జున నివాసంలో జరిగిన ఈ వేడుకలో కుటుంబ పెద్దలు, అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. నిశ్చితార్థ విషయాన్ని తెలియజేస్తూ శోభిత ఇన్స్టాలో పోస్ట్ పెట్టారు. 'మన పరిచయం ఎలా మొదలైనా? ప్రేమలో మన హృదయాలు కలిసిపోయాయి" అని నాగ చైతన్యను ఉద్దేశించి క్యాప్షన్ జత చేశారు. ఇక, సినిమాల విషయానికి వస్తే.. శోభిత ధూళిపాళ్ల 2013లో ఫెమినా మిస్ ఇండియా టైటిల్ విన్నర్ గా నిలిచారు. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించారు. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్తో పాటు హాలీవుడ్లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్నారు. నాగచైతన్య 'తండేల్' తో బిజీగా ఉన్నారు. చందూ మొండేటి దర్శకత్వంలో ఇది రూపొందుతోంది.

రిపబ్లిక్ సినిమా CINEMA

## గ్లోబల్ స్టార్ పై అదిరిపోయే పోస్టర్ తో "గేమ్ ఛేంజర్" రెండో సాంగ్ ప్రోమో డేట్ వచ్చేసింది



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా మావెరిక్ దర్శకుడు శంకర్ కాంబినేషన్ లో చేస్తున్న అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం "గేమ్ ఛేంజర్" కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూ-స్తుండగా ప్రస్తుతం అయితే సినిమా రెండో సాంగ్ కోసం ఎదురు చూస్తున్నారు. మరి ఈ సాంగ్ గా రా మచ్చా మచ్చా అంటూ సాగే సాంగ్ ని ఉదయం అనౌన్స్ చేశారు. మరి లేటెస్ట్గా అయితే ఈ సాంగ్ తాలూకా పోస్టర్స్ ని వదిలారు. మరి ఇందులో చరణ్ పై గ్రాండ్ సెలబ్రేషన్స్ సాంగ్ లా చరణ్ కూడా మంచి క్లాస్ లుక్స్ లో అదిరేలా కనిపిస్తున్నాడు. మరి తెలుగు సహా తమిళ్, హిందీ భాషల్లో ఈ సాంగ్ ప్రోమోని ఈ సెప్టెంబర్ 28న రిలీజ్ చేస్తున్నట్టుగా దీనితో రివీల్ చేసేసారు. మరి థమన్ ఈ సాంగ్ కి ఎలాంటి బీట్స్ని అందించాడో వేచి చూడాలి. ఇక ఈ చిత్రంలో కియారా అద్వానీ, అంజలి హీరోయిన్స్గా నటించగా శ్రీకాంత్, సునీల్, రాజీవ్ కనకాల తదితరులు నటించారు. అలాగే దిల్ రాజు నిర్మాణం వహిస్తున్న ఈ చిత్రం ఈ ఏడాది డిసెంబర్ 20న గ్రాండ్గా రిలీజ్‌కి రాబోతుంది.

## "దేవర" ఓటిటి రిలీజ్ పై లేటెస్ట్ న్యూస్

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ హీరోగా బాలీవుడ్ యంగ్ హీరోయిన్ జాన్వీ కపూర్ హీరోయిన్ గా దర్శకుడు కొరటాల శివ తెరకెక్కించిన అవైటెడ్ చిత్రం "దేవర" కోసం అందరికీ తెలిసిందే. అయితే ఈ చిత్రం కోసం అభిమానులు ఉత్కంఠగా ఎదురు చూస్తుండగా ఈ సినిమా థియేట్రికల్ రిలీజ్ తర్వాత వచ్చే ఓటిటి రిలీజ్ పై లేటెస్ట్ క్లారిటీ అయితే తెలుస్తుంది. ఈ చిత్రాన్ని మేకర్స్ భారీ ధరకి దిగ్గజ స్ట్రీమింగ్ సంస్థ నెట్ ఫ్లిక్స్ వారు సొంతం చేసుకోగా ఇందులో సినిమా వచ్చేది థియేటర్స్ రన్ జరిగిన 50 రోజుల తర్వాతే అని తెలుస్తుంది. దీనితో ఈ మధ్య కాలంలో వచ్చేస్తున్న నెల రోజుల గ్యాప్ లో కాకుండా 7 వారాల అగ్రిమెంట్ తో అయితే మేకర్స్ దేవర డీల్ చేసుకున్నారట. సో 50 రోజుల వరకు దేవర ఓటిటిలో రాదని చెప్పాలి. ఇక ఈ చిత్రానికి అనిరుద్ సంగీతం అందిస్తుండగా ఈ సెప్టెంబర్ 27 న భారీ ఎత్తున రిలీజ్‌కి రాబోతుంది.



## చరిత్రలో నేటి ప్రత్యేకత

- 1916: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మాజీ అధ్యక్షుడు, భాజపా హైందవ రాష్ట్రం సిద్ధాంతకర్త దీనదయాళ్ ఉపాధ్యాయ జననం (మ. 1968).
- 1948: భౌతిక శాస్త్ర ఆచార్యుడు, వేదాలను కంప్యూటరీకరించిన శాస్త్రవేత్త రేమెళ్ళ అవధానులు జననం.
- 1948: ప్రఖ్యాత భారతీయ గుండె వ్యాధి నిపుణుడు భూపతిరాజు సోమరాజు జననం.
- 1958: భారతీయ సంఘ సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, సాహితీకారుడు ఉన్నవ లక్ష్మీనారాయణ మరణం (జ. 1877).
- 1962: భారత మాజీ క్రికెట్ క్రీడాకారుడు రాజు కులకర్ణి జననం.
- 1985: భారత స్వాతంత్ర సమరయోధుడు చెలికాని రామారావు మరణం (జ. 1901).
- 2020: భారతియ సినిమా గాయకుడు, సంగీత దర్శకుడు, నటుడు ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం మరణం. (జ. 1946).



దీనదయాళ్ | రేమెళ్ళ అవధానులు
ఉన్నవ లక్ష్మీనారాయణ | రాజు కులకర్ణి
చెలికాని రామారావు | ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం

రిపబ్లిక్ స్పోర్ట్స్ SPORTS

## ఫిట్గా ఉంటే చాలు.. రికార్డులన్నీ బుమ్రావే: జహీర్ ఖాన్

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఫాస్ట్ బౌలర్లలో బెస్ట్ ఎవరు? అని అడిగితే ఎవరైనా సరే ఠక్కున చెప్పే పేరు బుమ్రా. అతడి ప్రభావం అంతటి స్థాయిలో ఉంటుంది.



అంతర్జాతీయంగా 400ం వికెట్లు తీసిన ఆరో భారత ఫాస్ట్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా నిలిచాడు. ఈ జాబితాలో కపిల్ దేవ్ (687), జహీర్ ఖాన్ (597) ముందున్నారు. అయితే, బుమ్రా ప్రస్తుతం మూడు ఫార్మాట్లలో కలిపి 402 వికెట్లు పడగొట్టాడు. ఇదే ఫిట్నెస్ కొనసాగిస్తే భవిష్యత్తులో రికార్డులన్నింటినీ అధిగమిస్తాడని జహీర్ వ్యాఖ్యానించాడు. బుమ్రా బౌలింగ్ శైలి ప్రత్యేకమని.. ప్రపంచంలోనే అత్యుత్తమ బౌలర్ అతడేనని తెలిపాడు. అయితే, ఫిట్నెస్పై కఠిన శ్రమ పెట్టాలని సూచించాడు. సహచర పేసర్ వికెట్లు తీస్తుంటే సంతోషం కలుగుతుందన్నాడు. "కెరీర్లో 400ం వికెట్లు తీయడం సాధారణ విషయం కాదు. పేసర్కు అత్యంత కష్టమైనదే. బౌలర్గా ఇలాంటి మైలురాయిని అందుకోవడం ఎప్పుడూ ప్రత్యేకమే. బుమ్రా ఇలాగే ఆడితే.. భవిష్యత్తులో మరిన్ని రికార్డులను బద్దలు కొట్టేస్తాడు. ప్రస్తుతం ఉన్న పేసర్లలో అతడే నంబర్వన్ బౌలర్. అయితే, తన శరీరాన్ని అత్యంత జాగ్రత్తగా చూసుకోవాలి. ఫిట్నెస్పై నిరంతరం జాగ్రత్తలు వహించాలి. ఎంత ఎక్కువగా ఆడితే.. అన్ని రికార్డులను అధిగమిస్తాడు. భారత్ పిల్లపై పేసన్ను రాబట్టడం సులువేం కాదు. కానీ, బుమ్రా వంటి వరల్డ్ క్లాస్ ప్లేయర్కు పరిస్థితులతో సంబంధమే లేదు. అసాధారణ పరిస్థితుల్లోనూ ఎలాంటి ఆయుధాలను సంధించాలనే దానిపైనే దృష్టిపెడతారు. అతడు పరిపూర్ణ బౌలర్. స్వింగ్, సీమ్కు అనుకూలంగా ఉంటే బుమ్రాను ఆపడం ఎవరితరమూ కాదు. అలా లేనప్పుడే ఆడటం చాలా కష్టం. యార్కర్లు, స్లో డెలివరీలతో ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టేస్తాడు" అని జహీర్ వ్యాఖ్యానించాడు.

## ఫ్యాషన్

మనం అందంగా కనిపించేందుకు చాలా ఫాలో అవుతాం. అందులో ముఖ్యంగా ఫ్యాషన్ ట్రెండ్స్. అయితే, వీటిలో కొన్నింటి కారణంగా చాలా ఆరోగ్య సమస్యలొస్తాయని చెబుతున్నారు నిపుణులు. అందరిలో ఫ్యాషన్గా కనిపించాలని కోరుకుంటారు కొంతమంది. అందుకోసం కొన్ని ఫాలో ట్రెండ్స్ ఫాలో అవుతారు. అయితే, వీటి వల్ల లుక్ ఎంతగా ఎలివేట్ అవుతుందో.. హెల్త్ ప్రాబ్లమ్స్ కూడా అలానే వస్తాయి. ఆ ఫ్యాషన్ ట్రెండ్స్ ఏంటి? వాటి వల్ల వచ్చేసమస్యలేంటో తెలుసుకోండి.

### హైహీల్స్..

హై హీల్స్ డ్రెస్సింగ్ స్టైల్ని అమాంతం పెంచుతుంది. దీని వల్ల చాలా ఫ్యాషన్గా కనిపిస్తారు. అయితే, వీటిని వేసుకోవడం వల్ల చాలా సమస్యలు కూడా వస్తాయి. ముఖ్యంగా స్పైన్ డ్యామేజ్ అవుతుంది. దీనికి కారణం బాడీ వెయిట్ ఫీట్ బాల్స్‌పై పడుతుంది. దీంతో ట్రిప్పింగ్ జరిగి. కండరాలు, స్నాయువుల నిర్మాణం కూడా మారుతుంది.




## టైట్ బట్టలు వేసుకుంటే గుండెపై ఎఫెక్ట్‌తో పాటు ఈ సమస్యలొస్తాయి



### బాడీ పియర్సింగ్..

ప్రజెంట్ పియర్సింగ్ కూడా ఫ్యాషన్. కాబట్టి, చాలా మంది బాడీలో ఎక్కడ పడితే అక్కడ పియర్సింగ్ చేయించుకుంటున్నారు. మీరు పియర్సింగ్‌ని సరిగ్గా చేసుకోకపోతే చాలా సమస్యలు వస్తాయి. ముఖ్యంగా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వచ్చి ఆ భాగంలో నొప్పి, వాపు ఉంటుంది.



### ల్యాప్‌టాప్ బ్యాగ్, హ్యాండ్ బ్యాగ్స్..

చాలా మంది హ్యాండ్ బ్యాగ్ వాడుతుంటారు. వీటిలో ఉన్న వస-్తువులన్నీ వేస్తారు. దీని వల్ల బరువు పెరుగుతుంది. అదే విధంగా, ల్యాప్‌టాప్ బ్యాగ్ కూడా బరువు ఎక్కువగా ఉంటుంది. వీటిని మనం భుజంపై వేసి క్యారీ చేసినప్పుడు భుజాలు, కండరాలపై ఎఫెక్ట్ పడుతుంది. దీని వల్ల బ్యాక్ పెయిన్ వచ్చే అవకాశం ఉంది.




### టై..

ఆఫీస్, బిజినెస్ ఫీల్డ్‌లో ఉండేవారు ఎక్కువగా సూట్‌పైకి టైలు వాడతారు. వీటిని వాడడం వల్ల చాలా సమస్యలస్తాయి. ముఖ్యంగా టై.. టైట్‌గా ఉంటే బ్రెయి-ఎన్‌కి సరఫరా తగ్గుతుంది. దీని వల్ల మూర్ఛ సమస్యలొస్తాయి. మెడ, భుజాలు, వీపు భాగంలో ఒత్తిడి పెరుగుతుంది.



### వెయిస్ట్ ట్రైనర్స్..



దీని వల్ల నడుము భాగం సన్నగా, నాజుగ్గా కనిపిస్తుంది. అందుకోస ఎక్కువగా మహిళలు వాడతారు. అయితే, దీనిని వాడడం వల్ల కడుపుకి సంబంధించిన సమస్యలు వస్తాయి. ఆకలి తగ్గుతుంది. జీర్ణ సమస్యలు పెరుగుతాయి. ఈ ప్రెజర్ లోపలి భాగాలు, డయాఫ్రమ్ మీద పడుతుంది. దీని వల్ల శ్వాస సమస్యలొస్తాయి.

### టైట్ బట్టలు..

టైట్ బట్టలు వేసుకోవడం వల్ల బాడీ స్ట్రక్చర్ బాగున్నా దీని వల్ల బాడీపై ఎఫెక్ట్ పడుతుంది. రక్త సరఫరాలో ప్రాబ్లమ్స్ వస్తాయి. నరాలు డ్యామేజ్ అవుతాయి. దీంతో పాటు కడుపు నొప్పి వస్తుంది. అంతేకాకుండా గుండె పనితీరు తగ్గుతుంది. కాబట్టి. జాగ్రత్త..

